
ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటుతున్న ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి


గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు


మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేస్తున్న బెహరా భాస్కరరావు తదితరులు


గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు అయితంశెట్టి గోపి, ఆళ్ల పైడిరాజు

క్లుప్తంగా

బెహరా ఆస్పత్రిలో ఉచితంగా ఓపీ సేవలు

గోపాలపట్నం: గోపాలపట్నం బెహరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత ఓపీ సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ఆస్పత్రి ఎండీ బెహరా రవితేజ తెలిపారు. ఈ నెల 3 నుంచి నవంబర్ 3 వరకు ఉచిత ఓపీ ఉంటుందని చెప్పారు. జనరల్ మెడిసన్ వైద్యుడు ప్రతీ రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, గ్యాస్ట్రోఎంటరాలజీ ఓపీ మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు, న్యూరాలజీ ఓపీ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు, పిల్లల వైద్యులు సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు, గైనిక్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు, అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..

రూ.50 వేల సాయం అందజేత


మురళీ మోహన్ కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న స్నేహితులు

గోపాలపట్నం: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీకి చెందిన బెల్లాని మురళీమోహన్ మృతి చెందాడు. ఆ కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మురళీమోహన్‌తో పాటు 1990–91లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తలో కొంత వేసుకుని రూ. 50వేల చెక్కు అందించి తమ మానవతాన్ని చాటు కున్నారు. ఏ అవసరం ఉన్నా తామంతా భరోసాగా ఉంటామని మురళీమోహన్ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

నేర నియంత్రణలో భాగస్వాములు కండి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ సాయి

మర్రిపాలెం: నేరాల నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కంచరపాలెం ఐదో పట్టణ సీఐ ఎస్.సాయి పిలుపునిచ్చారు. కైలాసపురం, కస్తూరినగర్ తదితర ప్రాంతాల్లో నేర నియంత్రణపై సోమవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్థానికులకు అవగాహన కల్పించారు.ఆయా ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ వాసుల తోపాటు స్థానికులు సంఘాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా నేరాలకు పాల్పడే వారిని త్వరితగతిన గుర్తించి నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రవికిషోర్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

మా వాకర్స్ క్లబ్ వితరణ

మురళీనగర్: మురళీనగర్ మా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా పెందుర్తి సమీపంలోని లయోలా వృద్ధాశ్రమం, సుజాతనగర్‌లోని ఆకార్ బాలికల సంరక్షణ కేంద్రాలను సభ్యులు సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందతున్న వారికి రూ.25 వేల విలువ చేసే ఎనిమిది రకాల నిత్యావసర సరకులు, రెండు రకాల పళ్లు నిర్వాహకులకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, పూర్వపు అధ్యక్షుడు అన్నెపు దామోదరరావు, ప్రస్తుత అధ్యక్షు బాలచెన్నయ్య, కార్యదర్శి అప్పలకొండ, కమిటీ సభ్యులు సతీష్, మోహన్, ప్రకాష్, భానుప్రకాష్, సత్యనారాయణ, రామారావు, నరసింగరావు, సర్పరాజు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత.. బాపూజీ

- ఘనంగా గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి
- పలు సేవాకార్యక్రమాలతో ఆత్మీయ నివాళి

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలు చోట్ల వద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్‌టీఎల్ అధికారులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జాతిపిత ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.


రవాణా శాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీటీసీ రాజారత్నం, ఆర్టీవో శ్రీనివాసరావు


విద్యార్థులతో ఎన్ఎస్‌టీఎల్ అధికారులు

గోపాలపట్నం: ఎన్ఎస్‌టీఎల్ ఆధ్వర్యంలో మహాపాత్ర మానసి ఆడిటోరియంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ అబ్రహాం వరుగీస్ మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రేమ సమాజం స్కూల్‌కు చెందిన 20 మంది విద్యార్థులకు రూ.20 వేలు ఖరీదు చేసే బ్యాగులు, మరో రూ.20 వేలు స్టైఫండ్ అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ ప్రతినిధులు డాక్టర్ హెచ్ఎస్.దాస్, డీఆర్ రాజేశ్వరి దేవి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

- ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు భూషణం మాస్టారు, ఎయిర్‌పోర్టు సీఐ బీఎండీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.
- గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే గణబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- మాధవదారలోని రవాణా శాఖ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఉపరవాణా కమిషనర్ రాజారత్నం పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, ఎంవీఐలు బాలాజీరావు, గణేష్ రెడ్డి, ఏఎంవీఐలు మాధవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.
- గోపాలపట్నంలోని తన నివాసంలో గాంధీజీ చిత్రపటానికి జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పూల మాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- యల్లపువానిపాలెం పాఠశాలలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల పైడిరాజు, నాయకుడు అయితంశెట్టి గోపాలకృష్ణ మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రమణమ్మ, గవర నాయుడు, కృష్ణ మూర్తి, సత్యనారాయణ, చిన్ని, సంతోష్ పాల్గొన్నారు.

మహాత్మా...నీకు జేజేలు..

విశాఖ విద్య: 52వ వార్డు కాకాని నగర్ కేటీబీ కళాక్షేత్రంలో నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు బి. చిరంజీవి, కార్యదర్శి భాస్కరరావు, తేజ, కాకాని నగర్ రెసిడెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

- 90 వార్డు బుచ్చిరాజుపాలెంలోని జీవీఎంసీ నిరాశ్రయుల షెల్టర్‌లో మేనేజర్ ఎల్లేటి మమత ఆశ్రయం పొందుతున్న వారితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేయించారు.

అహింసా మార్గంలో నడవాలి

మల్కాపురం: అహింసను పాటించడంతో పాటు విలువలను ఆచరించడంలో ప్రజలంతా మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గుల్లలపాలెం వుడాకాలనీలోని మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోని బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ములగాడ మండల పార్టీ ఇన్‌చార్జి అంగ రామ్‌ప్రసాద్, రేవళ్ల సత్యనారాయణ,అమరావతి,పొట్టిమూర్తి,ఖాన్,సంపత్‌కుమార్ పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- మల్కాపురం నగరాలవీధి వద్ద జరిగిన కార్యక్రమంలో ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం, ఎస్సీ ఎస్టీ సెల్ ప్రతినిధి పూండి మల్లేశ్వరరావు తదితరులు గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- 61వ వార్డు మల్కాపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మంగ,పాండు,బూస అప్పలరెడ్డి,శంకరరావు పాల్గొన్నారు.
- మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గాంధీ చిత్రపటానికి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ హేమలత పూల మాలలు వేశారు. అనంతరం అతిథులు డాక్టర్ హేమలతను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి,వై.అనసూయాదేవి ,గ్రంథాలయాధికారి అజేయ్‌కుమార్ పాల్గొన్నారు.
- ఇంటక్ ప్రతినిధులు గాంధీ జయంతి సందర్భంగా శాంతి ర్యాలీ నిర్వాహించారు. కార్యక్రమంలో ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం, నీరుకొండ రామచంద్రరావు,నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ఆర్పీపేటలో..

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు రామ్మూర్తిపంతులుపేటలో సోమవారం నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంవీఆర్ కృష్ణ, కె.ఎస్.నారాయణ, పైడిరాజు(గోపి), జి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దాం

సింధియా: గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు అన్నారు. వార్డు పరిధి గుడివాడఅప్పన్నకాలనీ, త్రినాథపురం, ఎస్సార్‌కాలనీ ప్రాంతాల్లో నిర్వహించిన గాంధీజీ జయంతి వేడుకల్లో లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో గాంధీజీ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి వంటి మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.
- జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవ, కాకరలోవలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మల్కాపురం జోన్ కార్యదర్శి పెంటారావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


గాంధీ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న పుర్రె సురేష్‌యాదవ్ తదితరులు


మల్కాపురంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగభూషణం తదితరులు


శాఖా గ్రంథాలయంలో డాక్టర్ హేమలతను సత్కరిస్తున్న నిర్వాహకులు


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు


బుచ్చిరాజుపాలెం నిరాశ్రయుల షెల్టర్‌లో మహాత్ముడికి నివాళులు

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత


కొత్తపాలెంలో బాధిత కుటుంబానికి నగదు అందిస్తున్న గోపాలకృష్ణ


బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలో రామకృష్ణ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్సార్ సీపీ నాయకుడు అయితంశెట్టి గోపాలకృష్ణ, వెల్ఫేర్ కార్యదర్శి వేదవతి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేలు అందించారు కార్యక్రమంలో వలంటీర్ కె. భవాని, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 91వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీకి చెందిన ఉప్పాటి మహేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు రూ.10 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ డానియల్, నాగరాజు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

సీతమ్మధార: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను ఫోర్త్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లా, పెడబయలు మండలం, బండపల్లి గ్రామానికి చెందిన జంపరంగి శంకరరావు, శ్రీమంజునాథ, అనకాపల్లి జిల్లా కొత్తకోటకు చెందిన కె.గణేష్ కలిసి నగరానికి గంజాయి తరలిస్తున్నారు. కైలాసపురం రోడ్డులో అనుమానస్పదంగా వారు కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. గంజాయి ఉన్నట్లు తేలింది.

ముగ్గురిని అరెస్ట్ చేసి 10 కిలోల గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకటరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ఆరోగ్య సురక్ష' శిబిరాలకు యూపీహెచ్‌సీలు సిద్ధం

కంచరపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు జీవీఎంసీ జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. జోన్–5కు సంబంధించిన నియోజకవర్గాల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా(యూపీహెచ్‌సీ)లను సిద్ధం చేశామని చెప్పారు. పబ్లిక్ హెల్త్, వైద్య అధికారులతో సోమవారం జెడ్సీ సమీక్షించారు. పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ సునీల్ కుమార్, ఇతర సిబ్బందితో కలిసి జోన్‌లోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. బాపూజీనగర్, ములగాడ, కంచరపాలెం(ఆర్పీ పేట), కప్పరాడ, రైల్వే న్యూకాలనీ, నరసింహనగర్, ఇందిరానగర్, శివనగర్, విద్యుత్‌నగర్(ఎన్‌జీజీవో కాలనీ), అంబేడ్కర్ కాలనీ, భవానీ గార్డెన్స్, ఏఎస్సార్ నగర్, గాంధీజీ వీధి(మల్కాపురం)యూపీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 4 నుంచి వైద్య శిబిరాలు ప్రారంభమవుతాయని, జోన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్సీ కోరారు.


ఇందిరానగర్ ఆరోగ్య కేంద్రం వద్ద జెడ్సీ కృష్ణ, అధికారులు

అందరి సహకారంతో కాలుష్య నియంత్రణ


ఆటోలో జీవీఎంసీ గాంధీ పార్కు వద్దకు చేరుకున్న మేయర్ హరివెంకటకుమారి


విద్యుత్ వాహనంపై చేరుకున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ

డాబాగార్డెన్స్: కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. నగర కాలుష్య నియంత్రణలో భాగంగా సోమవారం మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజా రవాణా ఆటోలో ప్రయాణించగా, జీవీఎంసీ కమిషనర్ విద్యుత్ వాహనంపై ప్రయాణించి జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని.. జాతిపిత, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. వారు మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. నగరంలో కాలుష్యం పెరుగుతున్న దృష్ట్యా ప్రజా రవాణాను వినియోగించాలన్నారు.

బై.. బై.. గణేశా..

- కోలాహలంగా నిమజ్జనోత్సవం
- ఘనంగా గణనాథుల ఊరేగింపు


ఊరేగింపులో కోలాటం చేస్తున్న చిన్నారులు

విశాఖ విద్య: ఎన్ఏడీ కూడలిలోని కాలనీల్లో గణనాథుల నిమజ్జనోత్సవం సోమవారం కోలాహలంగా జరిగింది. నవరాత్రుల పాటు మండపాల్లో పూజలందుకున్న బొజ్జగణపయ్య భక్తుల జేజేలు నడుమ వీధుల్లో ఊరేగాడు. బై.. బై.. గణేశా అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 52వ వార్డు శాంతినగర్‌లో జియ్యాని యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్.. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపులో వినాయకుడిని దారి పొడువునా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. జియ్యాని యూత్ నిర్వాహకుడు జియ్యాని విజయ్ ఊరేగింపునకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం యాదవ వీధిలో యాదవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ముగిశాయి. గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. దుర్గాదేవి, గణపతి, కుమారస్వామి, ఆంజనేయస్వామి వేషధారణలో పలువురు యువకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సేవ గరిడిలు, చిన్నారుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఊరేగింపులో అవాంఛనీయ ఘటనలు జరగకుండా మల్కాపురం పోలీసులు ఏర్పాట్లు చేశారు. అనంతరం గణనాథుడిని శారదా నదిలో నిమజ్జనం చేశారు. ప్రకాష్‌నగర్‌లో బాలమిత్రుల అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు చేపట్టారు. ఆర్‌కేపురం వద్ద కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనోత్సవం కనుల పండువగా సాగింది.


వినాయకుడి ఊరేగింపులో భక్తులు


దుర్గాదేవి వేషధారణలో యువకుడు

రేపటి నుంచి జిల్లాలో శౌర్య జాగరణ యాత్ర

సీతమ్మధార: యువతలో దేశభక్తి విలువలు పెంపొందించేలా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శౌర్య జాగరణ యాత్ర జిల్లాలో ఈ నెల 4 నుంచి 10 వరకు జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ విశాఖ నగర ఉపాధ్యక్షుడు నారాయణరావు తెలిపారు. గురుద్వారా దరి ఒక హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర దేశవ్యాప్తంగా ఐదు లక్షల గ్రామాల్లో చేపడుతున్నారన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 ఏళ్లు కావస్తున్నా సందర్భంగా యాత్ర కొనసాగుతుందని చెప్పారు. దేశభక్తుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడమే యాత్ర ఉద్దేశమని పేర్కొన్నారు. తగరపువలస, ఆనందపురం, భీమిలి, సింహాచలం, విశాఖ సిటీ, గాజువాక, స్టీల్‌ప్లాంట్, అనకాపల్లిలో యాత్ర జరుగుతుందని వివరించారు. సమావేశంలో నగర కార్యదర్శి అప్పలరాజు, రాష్ట్ర మఠ్ మందిర్ టోలిపుడి పెద్దిశర్మ, టి.పి.వెంకటేశ్వర్లు, బీజేపీ ధార్మిక సెల్ రాష్ట్ర కో–కన్వీనర్ విజయఫణి, రవీంద్ర పాల్గొన్నారు.